క్లుప్తంగా

క్రీడాకారులకు అభినందన



ఖోఖోలో విజయం సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న సత్యనారాయణ, తదితరులు

గజపతినగరం: 'ఆడుదాం ఆంధ్రా' నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో ఖోఖోలో మరుపల్లి జట్టు విజయం సాధించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు నియోజకవర్గ క్రీడల ఇన్‌చార్జ్ చింత సత్యనారాయణ అన్నారు. కబడ్డీ బాలుర విభాగంలో గంట్యాడ మండలం పెంట శ్రీరాంపురం, బాలికల విభాగంలో బొండపల్లి జట్లు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. విజయం సాధించిన క్రీడాకారులను శుక్రవారం ఆయన అభినందించారు. త్వరలోనే వారికి నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

రూ.2 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం



సీసీరోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సర్పంచ్, తదితరులు

గుర్ల: మండలంలోని చోడవరం గ్రామంలోని వెలంగంపూడి వీధిలో మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ తిరుమరెడ్డి పద్మావతి శుక్రవారం తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనులతో పాటు అర్హులైనా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహాన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సీసీ రోడ్డు పనులను వైఎస్సార్‌సీపీ నాయకులు అట్టాడ అప్పలరాజు, తిరుమరెడ్డి సురేష్ పరిశీలించారు.

పేదలకు అన్నదానం



ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న వెంకటరావు

జామి: మండల కేంద్రమైన జామిలో జె.డి.వలస గ్రామానికి చెందిన కొల్లూరు చినవెంకటరావు తనతల్లి జ్ఞాపకార్థం శుక్రవారం పలువురు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేదలకు అన్నదానం చేయడంలో తనకు సంతృప్తి ఉంటుందని ఆయన తెలిపాడు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం నేతలు సుబ్బలక్ష్మి, ఐ.సుబ్బరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం



నియామక పత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మెరకముడిదాం: మండలంలోని పెదపూతికవలస గ్రామానికి సంబంధించి ఉపాధిహామీ పథకం క్షేత్ర సహాయకులుగా జమ్ము లక్ష్మిని అధికారులు నియమించారు. ఎంపీడీఓ ఎం.రత్నం శుక్రవారం ఆమెకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, ఎంపీటీసీ ఎస్.సీతారామరాజు, ఉపాధిహామీ ఇంజినీరింగ్ కన్సల్టెంట్ నాగేంద్ర పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం

మెంటాడ(గజపతినగరం రూరల్): మండలంలోని తుమ్మికాపల్లి గ్రామానికి చెందిన కొయ్యాన పైడిరాజు అనారోగ్యంతో మృతిచెందడంతో వైఎస్సార్ బీమా తక్షణ సాయం క్రింద మృతుడి భార్య సీతమ్మకు శుక్రవారం రూ.10 వేలును గ్రామ సర్పంచ్ బెల్లాన త్రినాథరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు వైఎస్సార్ బీమా ఆర్థిక ఆసరాగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

గజపతినగరం: భారతీయ జనతాపార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రామరాజు అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బీజేపీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి అందరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ముందుగా కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు దేవర ఈశ్వరరావు, నియోజకవర్గ కో-కన్వీనర్ సరిది దుర్గారావు, ఎస్సీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ పి.గౌరీశంకర్, గజపతినగరం, బొండపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు ఏడుకొండలు, నానిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు



కొత్తవలస: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్‌తో కలిసి జాతీయ జండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో రిపబ్లిక్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చీపురుపల్లి: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సురేష్, వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



లక్కవరపుకోట: పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్‌ఐ గోపాలరావు



లక్కవరపుకోట: జమ్మాదేవిపేట వద్ద జ్యోతీరావ్ పూలే పాఠశాలలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న విద్యార్థులు



మెంటాడ: గజపతినగరం తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ అరుణ, సిబ్బంది



గంట్యాడ: తహసీల్దార్ కార్యాలయం వద్ద రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్ నీలకంటేశ్వర రెడ్డి, సిబ్బంది



మెరకముడిదాం: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీడీఓ రత్నం



గజపతినగరం: అగ్నిమాపక శాఖ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎస్ఎఫ్ఓ రవిప్రసాద్, సిబ్బంది



గుర్ల: పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్‌ఐ భాస్కరరావు



గుర్ల: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ అప్పలనాయుడు, తహసీల్దార్ పద్మావతి



చీపురుపల్లి: ఎంపీడీఓ కార్యాలయం వద్ద రిపబ్లిక్ డే వేడుకలు



చీపురుపల్లి రూరల్: గరివిడి పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎస్‌ఐ దామోదరరావు



వేపాడ: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్సై రాజేష్, గ్రామపెద్దలు, దళిత నేతలు



వేపాడ: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ప్రసన్నకుమార్



జామి: తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న తహసీల్దార్ హేమంత్‌కుమార్



శృంగవరపుకోట: జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు



శృంగవరపుకోట: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న న్యాయమూర్తి ఎస్.వాణి



కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ రమేష్



బొండపల్లి: తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న తహసీల్దార్ ప్రసాదరావు, ఎంపీపీ చలం నాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



గంట్యాడ: మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పిస్తున్న ఎంపీపీ పీరుబండి హైమావతి



చీపురుపల్లి రూరల్: గరివిడి మండల పరిషత్ కార్యాలయం వద్ద రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



గజపతినగరం: సివిల్ కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.కనకలక్ష్మి



మెరకముడిదాం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యుటీ తహసీల్దార్ గిరిధర్

భారీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు
- వైఎస్సార్‌సీపీ కాల్ సెంటర్ ప్రారంభం



కాల్ సెంటర్‌ను ప్రారంభించి సేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ భారీ విజయం సాధించి మరోసారి అధికారంలోకి వచ్చేలా పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషిచేయాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. అర్థన్నపాలెం సమీపంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల కాల్ సెంటర్‌ను పార్టీ నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ వేచలపు చిన్నరామునాయుడుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈసారి ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కోరుకున్న విధంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్రంలోని 175 స్థానాల్లోనూ విజయం సాధించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఎన్నికల కాల్ సెంటర్ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని, పార్టీ కార్యకర్తలు, నాయుకులు వినియోగించుకోవాలన్నారు. పార్టీ చేపట్టిన కార్యక్రమాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ పార్టీ గుండెల్లో పెట్టుకుంటుందన్నారు. కార్యకర్తలు పార్టీ గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కొత్తవలస, ఎల్.కోట, జామి ఎంపీపీలు నీలంశెట్టి గోపెమ్మ, గేదెల శ్రీనివాసరావు, అరుణ, జామి, లక్కవరపుకోట, వేపాడ జెడ్పీటీసీలు గొర్లె సరయు, తూర్పాటి వరలక్ష్మి, ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భీమిలి సభను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: విశాఖపట్నం జిల్లా భీమిలి వద్ద సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే ఎన్నికల శంఖారావం సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరై సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం సమావేశమై మాట్లాడారు. భీమిలి సభకు ఎస్.కోట నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరయ్యేలా వారిని సమాయత్తం చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు మంచి చేసింది కాబట్టే 'మీ కుటుంబానికి మేలు జరిగిందని భావిస్తే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయండని' సీఎం వైఎస్ జగన్‌మోన్‌రెడ్డి ధైర్యంగా అడుగుతున్నారని అన్నారు. ప్రజలను మోసం చేసిన టీడీపీ నాయకులు ఏం చెప్పి వారి ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. డీసీసీబీ చైర్మన్ వి.చిన్నరామునాయుడు, వేపాడ, ఎల్.కోట, జామి జెడ్పీటీసీలు ఎస్.అప్పారావు, తూర్పాటి వరలక్ష్మి, గొర్లె సరయు, కొత్తవలస, జామి, ఎల్.కోట ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

గంట్యాడ: మద్యం తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. గంట్యాడకు చెందిన ఓ వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో కొఠారుబిల్లి జంక్షన్ వద్ద గురువారం రాత్రి మాటు వేసి అతన్ని పట్టుకున్నారు. అతని వద్ద 30 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేంద్రనాయుడు తెలిపారు.

మాజీ మంత్రి కోళ్ల అప్పలనాయుడు భార్య మృతి



పైడితల్లమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: మాజీ మంత్రి, దివంగత కోళ్ల అప్పలనాయుడు సతీమణి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అత్త కోళ్ల పైడితల్లమ్మ శుక్రవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు తుదిశ్వాస విడిచారు. ఆమె పార్థివదేహాన్ని ఖాసాపేట తరలించారు. ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు పైడితల్లమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు



లబ్ధిదారుడికి రైస్ కార్డు అందజేస్తున్న ఎంపీటీసీ భవాని, సర్పంచ్ పాపునాయుడు

గంట్యాడ: సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీటీసీ పొటుపురెడ్డి భవాని, సర్పంచ్ వర్రి పాపునాయుడు అన్నారు. మండలంలోని పెదవేమలి సచివాలయంలో కొత్తగా మంజూరైన రైస్ కార్డులను శుక్రవారం లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గతంలో ఏమి కావాలన్నా మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఉన్న ఊరులోనే అన్ని సేవలు అందుతున్నాయని అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వల్ల పరిపాలన సులభతరం అయిందన్నారు. కార్యక్రమంలో గ్రేడ్-ఇ కార్యదర్శి సంతోష్ కుమార్, వేల్ఫేర్ అసిస్టెంట్ అనిల్‌కుమార్, మహిళా సంరక్షణ కార్యదర్శి నీలమ, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్, ప్రింటర్ వితరణ



బొండపల్లి: నెలివాడ జెడ్పీ హైస్కూల్‌కు కంప్యూటర్‌ను అందచేస్తున్న దాతలు

బొండపల్లి: మండలంలో నెలివాడ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు కంప్యూటర్‌ను వితరణ చేశారు. గ్రామానికి చెందిన పెండ్యాల శ్రీనివాసరావు, అకిరెడ్డి రామారావు, నెట్టి గురునాయుడు, బడిబట్ల ఈశ్వరమ్మ తమ సొంత నిధులతో కంప్యూటర్‌ను కొనుగోలు చేసి శుక్రవారం పాఠశాల హెచ్‌ఎంకు అందజేశారు. సర్పంచ్ తాళ్లపూడి కీర్తి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు వారిని అభినందించారు.

- **దత్తిరాజేరు:** మండలంలోని వంగర గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామ సర్పంచ్ దత్తి నారాయణప్పలనాయుడు, గ్రామానికి చెందిన టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ దత్తి చిరంజీవి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రింటర్‌ను అందచేశారు. ఎంఈఓ-2 సుధాకర్ చేతులమీదుగా రూ.18 వేలు విలువ చేసే ప్రింటర్‌ను హెచ్‌ఎం సునీతకు అందజేశారు. నాడు-నేడు కార్యక్రమంతో గ్రామంలోని పాఠశాల రూపురేఖలు మారాయని, విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. పాఠశాల అభివృద్ధికి తమవంతుగా ప్రింటర్‌ను అందించినట్లు చెప్పారు.

బల్లంకి తీర్థంలో బండ్ల వేషాలు



తీర్థంలో ఆకట్టుకున్న బండ్ల వేషాలు



గ్రామదేవత మరిడిమాంబ అమ్మవారు

వేపాడ: మండలంలో అత్యంత ప్రసిద్ధి చెందిన బల్లంకి మరిడిమాంబ తీర్థమహోత్సవం శుక్రవారం ప్రారంభమైంది. మహిషాసుర మర్దిని విగ్రహంతో పాటు తులసీ, జలంధర, ప్రమీలార్జునీయం, కురుక్షేత్రం, ద్రౌపది వస్త్రాపహరణ, శ్రీరామపట్టాభిషేకం, హనుమద్రామసంగ్రామం, గరుడ గర్వభంగం తదితర బండ్ల వేషాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. తీర్థమహోత్సవాలను పురస్కరించుకుని మూడు రోజులపాటు అమ్మవారికి అర్చకుడు మేడపాటి కిశోర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పిల్లలను పెద్దలను అలరించే రంగుల రాట్నాలు తీర్థంలో ఆకర్షణగా నిలిచాయి. డప్పువాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. బల్లంకి, బానాది, ఎం.శింగవరం, నీలకంతరాజపురం, భర్తవానిపాలెం, జమ్మాదేవిపేట, పెదగుడిపాల తదితర గ్రామాలకు మరిడిమంబ ఇష్టదైవం కావడంతో తీర్థమహోత్సవంలో జనసందోహం కనిపించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వల్లంపూడి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.